# పారిజాత

**శిరంశెట్టి కాంతారావు**

'శత్రుజన భయంకర
సర్వమత సమతోద్ధారక
కుతబ్‌షాహీ వంశకులదీపక
గోలకొండ రాజ్య అధినాయక!

శ్రీశ్రీశ్రీ తానీషా వారు పరిటాల పరగణా సందర్శ నమునకై భాగ్యనగరమునుండి బయలుదేరి మార్గమధ్య మున మునగాల పరగణా సరిహద్దులను దాటుకొని నేటికి మూడవ దినమున మనగోపాలపురమునకు విచ్చే యుచున్నారు.

కావున పురవాసులెల్లా స్తోత్ర పాఠములతో, పుష్ప నీరాజనములతో తానీషా వారిని స్వాగతించవలసిన దిగా మన గోపాలపుర రాజ ప్రతినిధులైన కొత్వాల్ హసన్ హష్మీ వారు ఫర్మానా జారీ చేయుచున్నారహో'' వీధులన్నీ మారుమోగేలా దండోరా వినిపిస్తూ గ్రామ సేవకులు కొందరు వేణుగోపాలస్వామి ఆలయం మీదుగా యాదవుల వీధివైపు సాగిపోయారు.

ఆ వేణుగోపాలస్వామి ఆలయ అర్చకుల నివాస భవనపు రెండో అంతస్తు ఉత్తర ద్వారము వెనుకగా నిలబడి దండోరాను విన్న అర్చకుని ఏకైక కూతురు పద్దెనిమిది సంవత్సరాల పారిజాత నిశ్శబ్దముగా తన పడకటింటిలోకి వెళ్ళి చర, చరా ఏదో లేఖను వ్రాసి తన పెంపుడు పావురము మెడలో వేసి ముమ్మారు ఆపావురమును ప్రేమమారగా దువ్వి ఆకాశంలోకి ఎగు రవేసింది.

ఆ పావురము గాలిలోనే తప, తపా రెక్కలు అల్లా ర్చుతూ ఆలయానికి తూరుపు దిశగా సాగిపోయింది.

❖ ❖ ❖

గోపాలపురానికి పడమరదిశలో విశాలమైన మైదానం ఉంది. గ్రామస్తులా మైదానాన్ని పటాలం మైదానం అంటారు. తానీషా వారు ఎప్పుడైనా గోల కొండ కోట నుండి పరిటాల పరగణా సందర్శనానికి వెళ్ళేటప్పుడు ఆ మైదానములోనే కొద్దిరోజులు విడిది చేసి విశ్రాంతి తీసుకుంటారు.

అదేవిధంగా ఈసారి కూడా మైదానమంతటా పచ్చటి తివాచీ పరిచినట్టు పెరిగిన చిగురుగడ్డిమీద తెల్లటి గుడారాలు ఓ క్రమపద్ధతిలో ఏర్పాటు చేయబ డ్డాయి. ఆ గుడారముల ముందు రంగు రంగుల దుస్తులు, తలపాగాలూ ధరించి చేతుల్లో కత్తులు, కటార్లు, బళ్ళా పట్టుకుని గస్తీ తిరుగుతున్న సిపాయి లతోనూ, మేజువాణీలతోనూ, గుర్రాలు, ఏనుగులు, ఒంటెలతోనూ ఆ పటాలము మైదానమంతా కళ, కళ లాడుతూ కన్నుల పండుగలా ఉంది.

మైదానము చివర తూర్పు ముఖంగా తానీషా వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అతిపెద్ద ఆకు పచ్చ గుడారము, ఆ గుడారమునకు కొద్ది దూరములో తయారు చేయబడిన దర్బార్ వేదిక, ఆ వేదికమీద తెల్లగా మెరిసిపోతున్న మెత్తటి పరుపులు, ఆ పరుపు లమీద విరజిమ్మబడిన సువాసనా ద్రవ్యములు, ఆ వేది కనానుకుని కుడివైపున మంత్రులకు, రాజోద్యోగులకు, ఎడమవైపున పురప్రముఖులకు ఉచితరీతిన ఆసన ములు ఏర్పాటు చేయబడ్డాయి. ఆ వరసులకు మధ్య స్తంగా చివరి భాగంలో తానీషా వారికి అభిముఖంగా సామాన్య జనాలకోసం తంతెలు, తంతెలుగా కూర్చునే ఏర్పాట్లు చేయబడ్డాయి.

చూస్తుండగానే ఆ దర్బార్ ప్రాంగణము జనంతో నిండిపోసాగింది.

మరికొంతసేపటికి తన ప్రత్యేకమైన విడిది నుండి తానీషావారు దర్బార్ ప్రాంగణమునకు విచ్చేయుచు న్నట్టుగా వందిమాగధుల స్తోత్రధ్యానములు, సైనిక నగారా వినిపించసాగాయి.

ఆ శబ్దాలను వింటూనే దర్బార్ ప్రాంగణము ఒక్క సారిగా నిశ్శబ్దమైపోయింది.

మేలిముసుగులు ధరించిన అతివలు కొందరు తానీషావారు కదలివచ్చే మార్గమునకు ఇరువైపులా నిల బడి విరులవానకురిపిస్తుంటే దరహాసవదనంతో మెల్లగా వేదికమీదకు రావడం గమనించిన సభికులంతా లేచి నిలబడి సముద్రపు అలల మాదిరిగా 'హోరు' వారిని ఘోషిస్తూ జయ, జయ ధ్వానములు చేయసాగారు.

ప్రజల అభివాదములను స్వీకరిస్తూ... చిరుకంప నంతో శిరస్సును ఊగిస్తూ... మెల్లగా వేదికనెక్కి పట్టు బాలీసులమీద సుఖాశీసులయ్యారు తానీషావారు.

ఆ వెనువెంటనే గోపాలపురం ప్రముఖులంతా పేరు, పేరున లేచి వెళ్ళి తానీషావారికి అభివాదాలు తెలియజే సుకున్నారు.

వేదికమీదికి వచ్చిన పురప్రముఖులనందరిని సంద ర్శిస్తూనే, ఎప్పుడూ అందరికన్నా ముందుగా తమ దర్శ నానికి విచ్చేసే వేణుగోపాలస్వామి అర్చకుల వారు అంత వరకూ రాకపోవడాన్ని గమనించిన తానీషా వారు తన చెంతనే ఉన్న కొత్వాల్ హసన్ హష్మీని అదే విషయమై ప్రశ్నించినారు.

కొత్వాల్ నోరు విప్పి తానీషా వారితో ఏదో చెప్పబో తున్నంతలో

దర్బార్‌లోని సామాన్యజనుల మధ్యనుండి గబ గబా ముందుకొచ్చిన ఇద్దరు ముస్లిం వృద్ధ దంపతులు ''హమీ మాఫ్‌కరో జహాపనా! హమారా మున్నా నే గాయబ్‌హో గయా! మాషా అల్లా! హమారా మున్నాకో హమే వాపస్ దేదీజియే, హమ్ సబ్ ఏగావ్ ఛోడ్‌కే బహత్ దూర్ చెలీ జాయేంగే!'' అంటూ కబోది పక్షుల్లా విలపించసాగారు.

'వాళ్ళంటున్నదేమిటి?' అన్నట్లుగా కొత్వాల్ వైపు పరి కించి చూశారు తానీషావారు.

''నేను చెబుతాను రాజాసాబ్!'' అప్పుడే దర్బార్ ప్రాంగణంలోకి అడుగుపెడుతూ విషాదస్వరంతో పలి కాడు వేణుగోపాలస్వామి ఆలయ అర్చకుడు.

''చెప్పండి అర్చకస్వాములూ! చెప్పండి. ఇప్పటివ రకూ మీరాకకే ఎదురుచూసినాము'' ఆదరముగా సంబో ధిస్తూ గౌరవముగా ఆహ్వానించినాడు తానీషా వారు.

''ఏమని చెప్పాలి రాజాసాబ్! సాంప్రదాయంకోసం ప్రాణాలనుకూడా లెక్కచేయని మా ఇంట మొదటిసా రిగా ఓ దురదృష్ట సంఘటన సంభవించినది'' కనులు చెమర్చుతుంటే అన్నాడు అర్చకుడు.

''ఏమది స్వామీ!'' మరింత ఆదరముగా అడిగినాడు తానీషా వారు.

''మా బహిప్రాణమైన మా ఏకైక కుమార్తె పారిజాత పదునెనిమిదేండ్ల ఎలనాగ. ఈ వృద్ధ దంపతుల మను మనితో ప్రేమపాశములో తగులుకున్నది. పొద్దున లేచి నది మొదలు రాత్రి పరుండబోవు వరకు అను నిత్యం దైవచింతనలో మునిగితేలే మా ఇంటి చిన్నదాని ప్రేమను ఈ సన్నజీవుల ఇంటి చిన్నవాడితో ఎలా ఆమోదించగ లము?

ఈ విషయమునే కొత్వాల్ వారితోనూ విన్నవించు కొంటిమి. అయిననూ ప్రయోజనశూన్యమై మొన్నటి దినము అర్ధరాత్రమున మా కన్నుగప్పి ఎచటికో ఎగిరి పోయినారు. అప్పటి నుండి మా ఇంటి మగనాలు అన్న పానీయములు ముట్టక కంటికి, మంటికి ఏకధారగా రోది

## నానీలు

పేదవాడి బతుకు
అతుకులు
నోటికి దూరంగానే
మెతుకులు

కొందరికి
హోదాల ముసుగు
సొంతలాభం కోసం
ప్రజాపనుల్లో లోసుగు

సంకల్పం
విత్తనం లాంటిది
మంచిదైతే
వృక్షమై రక్షిస్తాది

మమతలైనా
మాయలైనా
మనిషి చుట్టూనే
సృష్టి వాళ్ళదేగా!

పదవులకోసం
వేగంగా పరుగులు
మనసుల నిండా
స్వార్థం పురుగులు

అనుబంధాల
తీగె తెగితే
ఆత్మీయతారాగం
మూగబోదూ!

కష్టాల కౌగిటిలో
కార్యకర్తలు
ఇష్టాల ఆరగింపులో
నాయకులు

ఎస్.ఆర్.భల్లం

స్తుంది.

సత్వరమే మా పట్టిని ఎక్కడ ఉన్నా పట్టి మా కప్ప గించండి ప్రభూ! లేని యెడల మా ఇల్లాలు మాకు దక్కుట కల్ల'' అంటూ జరిగిన ప్రతి విషయాన్నీ వివ రించాడు అర్చకుడు.

## చీమలు

పసందైన శ్రీశ్రీ 'మహాప్రస్థానం'
చేతబూని
గడగడచదవాలనిపించి
మెచ్చిన మంచంమీద
వెల్లకిలా పడుకొంటే
చిన్న చితక చీమలు
కుడుతూనే ఉన్నాయ్!
మతిపోగొడుతూనే ఉన్నాయ్!
చిరాకుతో పరాకుతో
గోళ్ళు వాటి పనిచేస్తూనే ఉన్నాయ్!
అయినా నే నొదలలేదు
శ్రీశ్రీని మహామేస్త్రీని!
చదువంగా చదువంగా
కోపంగా గోకంగా
కంగారుగ మనసులోన
శ్రీశ్రీ ప్రియబాంధవ కుసుమాలు
అగ్గిపుల్లా! కుక్కపిల్లా! సబ్బు బిల్లా మెరువగ
శ్రీశ్రీ చూపులు నాపై
కారాలూ మిరియాలవ్వగ
హీనమైన చీమలే
అగణితభావాలై
కవితామయమై పల్లవింప
చిరాకు చిటపటలో
చిరునవ్వులు నవ్వులు చిందులేయ
చిరుగాలులు వించు చేయ
ఆ చిట్టి చితక చీమలే
ఏనుగు గుంపై సాగిపోయే!

రాధాకృష్ణ మోపిదేవి

''హ్హో, హ్హో మేము ఏనాడూ ఊహకు సైతము అందని సంఘటనను ఈనాడు వింటున్నామే! అయి ననూ చెట్టుమీది కాయకు, సముద్రములోని ఉప్పుకూ జతకుదిరినటుల ఎక్కడో ఊరి చివర మా పూలతోటలో పనిచేసుకొని బ్రతికే ఓ నిరుపేద ముస్లిం యువకునికి, నిరంతరం సాంప్రదాయుల మధ్య ఒదిగియుండే అర్చ కస్వాముల ఇంటి కూనకూ మధ్య ఈ మొహబత్ ఎటుల సంభవించినది?'' ఒకింత ఆశ్చర్యానికి లోనవుతూ ప్రశ్నించినాడు తానీషావారు.

''మీరు వచించినది అక్షర సత్యమే ప్రభూ! మీ పూర్వీ కులనుండి స్వామికైంకర్యముకోసము ఏర్పాటు కాబడిన పూలతోటనుండే మాలలు వచ్చుచున్నవి. గత నాలుగు తరాలుగా అర్చకత్వం మాకేలాగున వచ్చుచున్నదో, ఆలా గుననే పూలతోట సంరక్షణ, స్వామికి పూలమాలల ఏర్పాటూ ఈ మొహిద్దీన్ పరివారమునకే వచ్చుచున్నది. ఈ వృద్ధులతోపాటుగా బాల్యము నుండి వీరి మనుమడు కూడా స్వామివారికి పూమాలలు తెచ్చుచుండెడివాడు. అలా బాల్యము నుండియే వారిరువురి మధ్య స్నేహ సంబంధములు పరిఢవిల్లుచూ వచ్చుచున్నవి. ఆ స్నేహమే తుదకు ఇంతటి పరిస్థితికి దారితీసినది'' ఆవి ధంగా తన మనసులోని మాటలను బయటపెట్టినాడు ఆలయ అర్చకుడు.

''అంతేకాదు జహాపనా పోయిన పీర్లపండుగ తొమ్మిదో సరగత్తు నాటి రాతిరి జరిగిన సంఘటనే నిస్సందేహముగా వారిరువురి మధ్య ప్రేమకు దారి తీసియుండునని మా నమ్మకము'' తన మనసులోని సందేహాన్ని బయటపెడుతూ అన్నాడు కొత్వాల్.

''అదేమిటో వివరించండి'' దర్బార్‌లోని జనులను పరికిస్తూ అన్నాడు తానీషావారు.

''ఆరోజు రాతిరి భగ, భగ మండుతున్న నిప్పుల గుండము చుట్టూ అలవా తొక్కుతున్న వారిని తమ గుండెలు చిక్కబట్టుకొని ఊరి జనమంతయు చూచు చుండిరి. ఆ జనము మధ్య అందరికన్నానూ ముందు వరుసలో ఎర్రటి వస్త్రములు ధరించి పొగడ పువ్వు మాది రిగా మెరిసిపోవుచూ నిలిచియున్న ఈ అర్చక స్వాముల కూతురు ఆనందముతో కేకలు వేయసాగినది.

ఆవిడ ఆనందమంతా తనను చూచే అన్న ఓ వెర్రి తలంపు తన హృదయమును ఊపివేయుచుండగా పీరీని ఎత్తుకున్న వారి మనుమడు మొహమూద్ నిప్పుల గుండ మునందు కుప్పించి దుముకుతూ అలవా తొక్కుతుంటే గుండములో నుండి ఎగిసిపడుచున్న నిప్పురవ్వలకు

**మనోహరి**

**మా**నవుడే నా సందేశము
మనుష్యుడే నా సంగీతము అని ఎలుగెత్తిన వాడా!
రాజసౌధాలలోని తెలుగు కవితాకన్యను
ఖండించినవాడా!
కార్మిక, కర్షక సంక్షేమాన్ని కాంక్షించినవాడా!
భావావేశంతో తెలుగువారిని ఊగించినవాడా!
తెలుగు కవిత్వాన్ని కొన్నేళ్ళపాటు శాసించినవాడా!
ధనస్వాముల దునుమాడే 'ఖడ్గసృష్టి'
కావించినవాడా!
తెలుగు ముంగిళ్ళలో సిరిసిరి మువ్వలు మోగించినవాడా!
ప్రాసక్రీడలాడిన వాడా!
లిమరిక్కులు జపించిన వాడా!
మరో ప్రపంచాన్ని సృష్టించినవాడా!
సమసమాజాన్ని దర్శించిన వాడా!
'మహాప్రస్థానం' సాగించినవాడా!
'అనంతం'గా వ్యాపించినవాడా!
ఓ శ్రీశ్రీ మహాకవి! మహాకవీ! మహాకవీ!
నీకిదే ఇదే నా వందనం
పాదాభివందనం

గ్రామస్తులు దూరముగా జరుగుచుండగా తాను మాత్రము ఉన్న చోటుననే ఉండి నిర్భయముగా చూడ సాగినది పారిజాత.

ఇంతలో...

అప్పటివరకు గుండమునకు కొలది దూరములో రావి చెట్టుకింద నిలుచుండి నెమరువేయుచున్న ఊరి ఆబోతునకు మరి ఎందులకు కోపము వచ్చినదోగాని వచ్చినది. అంతే! ఒక్కసారిగా ఉరుము ఉరిమినటుల రంకెలు వేయుచు, ముందు కాళ్ళ గిట్టలతో నేలను దువ్వుచూ ఒక్కసారిగా నాలుగు కాళ్ళతో గాలిలోనికి కుప్పించి దుముకుతూ, తోకను పైకి ఎత్తి గుండము వద్ద ఎర్రని దుస్తుల్లో వెలిగిపోవుచున్న పారిజాతను కుమ్మివేయాలన్న కసితో దూసుకువస్తున్న ఆబోతును దూరము నుండే గమనించిన జనము హాహాకారములు చేయుచూ చెల్లా చెదురుగా పరుగులు తీయసాగిరి.

ఆ కోలాహలమునకు మరింతగా రెచ్చిపోయిన ఆబోతు గాలితో పోటీపడుచున్నటుల పారిజాత వైపునకే రాసాగినది.

ఆబోతు తనమీదకే వచ్చుచున్నదన్న విషయమును గమనించిన పారిజాత భయముతో నివ్వెరపోవుచూ అటులనే నిలుచుండిపోయినది.

జరుగబోవు విపత్తును గ్రహించిన మహమూద్ తక్షణమే తన పీరిని పక్కవానికి అందించి అదే ఊపున ముందునకురికి పారిజాతను భుజమునకు ఎత్తుకొని, పామువలె మెలికలు తిరుగుచూ పరుగులు తీయుచుండ, ఆబోతు మరింత కోపముతో బుసలు కొడుచూ మహమూద్‌ను వెంటపడి తరుమసాగినది.

జరుగుచున్న దృశ్యమును వీక్షించుచుండిన ఊరి జనులు ఏమి జరుగనున్నదోయన్న ఆందోళనతో దిక్కులు పిక్కటిల్లేలాగున హాహాకారములు చేయదొడగిరి.

భుజముమీది బరువుతోడ అటు, నిటు పరుగులు తీయుచున్న మహమూద్‌నకూ, ఆబోతునకూ మధ్య గల దూరము అంతకంతకూ తరిగిపోవుచుండగా జనుల అరుపులు ఇంకనూ పెరిగిపోవుచుండెను.

ప్రమాదము దాపునకు వచ్చుచున్నదని గ్రహించిన మహమూద్ అటు, నిటు పరుగులు తీయుచుండిన వాడు, ఆఖరున ఆ దాపుననే ఉన్న పురాతన కోట బురుజుపైకి పరుగులు తీసినాడు.

ఆ కోట బురుజు మెట్లమీదుగా పూకి ఎక్కలేని ఆబోతు రంకెలు వేయుచూ కొంతసేపు అచటనే తిరుగాడి మెలమెల్లగా శాంతించిన మీదట ఊరి పొలిమేరల లోనున్న శివాలయము దిశగా సాగిపోయినది.

ఆబోతు కనుమరుగు అయినపిమ్మట ఒక్కసారిగా ఊపిరులు తీసుకున్న ఊరి జనులు 'జయహో మహమూద్, జయహో!' అనుచూ తమ హర్షాతిరేకములను వ్యక్తము చేయుచూ కోట బురుజుమీదికి పరుగులు తీసినారు.

కోట బురుజుపైన కనిపించిన దృశ్యమును చూచిన వారంతయు నిశ్చలముగా నిలిచిపోయిరి.

ప్రాణభయముతో భీతిల్లిపోయిన పారిజాత వజ, వజ వణుకుచూ కనులు మూసుకొని మహమూద్‌ను నాగినిలా పెనవేసుకుపోయి రోదించుచుండగా, తను ఆమెను గాఢముగా హృదయమునకు హత్తుకొని ఆమె వెన్ను నిమురుచుండెను.

ఊరి వారి కల, కలముతో కన్నులు తెరిచిన పారి జాత వాస్తములోన్కి వచ్చి మహమూద్ నుండి విడివడి సిగ్గుతో తలవంచుకు నిలిచిపోయినది.

అందరికంటే ఆఖరున కోట బురుజుపైకొచ్చిన అర్చ కులు కూతురు చేయిపట్టుకుని నిశ్శబ్దముగా మెట్లు దిగి పోయినారు.

'నా ప్రాణములను కాపాడిన నేస్తమా! నీవు కాపా డిన ఈ తనువు సమస్తం నీకే నైవేద్యం' అన్నటుల మరల, మరల వెనుదిరిగి చూస్తూ మెల్లన తండ్రితో కూడి దిగి పోయినది పారిజాత.

ఆ విధముగా బాల్యమునుండి పూబాలల సాక్షిగా మొదలైన వారి స్నేహం చివరకు ఆబోతు మూలమున యుక్తవయసున ప్రేమ బీజము వేసినది. కులమతాల కట్టుబాట్లు తమను ఏకము కానివ్వనన్న తలంపుతో వారు సాహసము చేసియుండవచ్చు'' సంవత్సరము కిందట జరిగిన సంఘటనను అప్పుడే జరిగినంత కూలంకషంగా కన్నులకు కట్టినట్టు వివరించాడు గ్రామ కొత్వాల్ హష్మి.

''మరి ఇప్పుడా చిన్నారుల విషయమేమైనది?'' ఎడ మచేత నింపాదిగా గడ్డము నిమురుకుంటూ ప్రశ్నించి నాడు తానీషా వారు.

''ఏమున్నది జహాపనా! తమ కంఠములో ఊపిరు లున్నంతవరు ఈ అనాచారమును, వర్ణ సంకరమును అంగీకరించునది లేదని తేల్చి చెప్పిన అర్చకులవారు తన కూతురిని ప్రపంచము ముఖము చూడకుండా కట్టుది ట్టము చేసినారు.

నిర్బంధము పెరిగిన కొలది ప్రేమ మరింతగా ప్రవ ర్ధమానమవుతుందన్న వాస్తవమును నిజము చేయుచు మొన్నటి దినము నడిరేయి ఈ అర్చకుల కన్నుగప్పి ఆ యువజంట ఎచటికో ఎగిరిపోయినది'' వివరించాడు కొత్వాల్ హసన్ హష్మి.

''లేదు, నిజమైన ప్రేమికులెపుడూ పిరికివాళ్ళలా పారి పోరు. ప్రేమకు పట్టాభిషేకం జరిపించిన ఈ కుతుబ్ షాహీ వంశపాలనలో ప్రేమకు పరాజయము ఉండుటకు వీలులేదు. ఇక్కడ కుల, మతముల పంజరమును బద్ద లుకొట్టిన ఆ చిన్నారులు నేరుగా మా సమక్షమునకు విచ్చేసి, మా ఆశ్రయమును అర్థించినారు. వారిద్దరినీ మన స్ఫూర్తిగా ఆశీర్వదించి మా రక్షణలోనికి తీసుకొనినాము. మాకీ కుల, మతముల పట్టింపులు లేవు. ప్రేమయే దైవ మని నమ్మే అల్లా వారసులము. కావున రేపటి ఉదయము సరిగా ఇదే సమయమునకు వారలనిచటకు రప్పించి, ఇదే దర్బారున, ఈ సకల జనుల సమక్షమున ఆ ప్రేమ జంటకు మా చేతులమీదుగా కళ్యాణము జరిపింతు ము'' అంటూ సభాసదులందరికీ తన నిర్ణయమును తెలియజేశాడు తానీషావారు.

❖ ❖ ❖

తానీషావారి నిర్ణయమును ఎదిరించలేక, కూతురు ప్రేమను అంగీకరించలేక అర్చకులవారు తలవంచుకుని దర్బార్ నుండి వెళ్ళిపోయి, అదే రాత్రి ఎవ్వరికంటా పడ కుండా భార్యతో సహా ఇల్లు విడిచి ఎటో వెళ్ళిపోయాడు.

''మన అర్చకస్వామి వారు ప్రాణంకన్నామిన్నగా పెంచుకున్న ఒక్కగానొక్క కూతురు ఎంతకు తెగించి పోయింది!

అర్చక స్వామిలేని ఆలయంలో స్వామి వారికి నైవే ద్యము పెట్టునదెవరు?

రాజ్యాన్ని ఏలే తానీషావారికి ఏది చేసినా చెల్లుబాటు జరుగుతుంది కానీ, మనవంటి సామాన్యులకు ఈ ప్రేమలు, దోమలు ఏల?'' విషయము తెలిసిన ఊరి జనం రకరకాలుగా చెప్పుకోసాగారు.

తన ఫర్మానాను ధిక్కరించి ఎటో వెళ్ళిపోయిన అర్చ కస్వామి దంపతులమీద ఆగ్రహంతో రగిలిపోయిన తానీ షావారు, వాళ్ళు ఎక్కడ ఉన్నా బంధించి తీసుకుర మ్మంటూ కొత్వాల్‌కు హుకుం జారీచేశాడు.

తానీషావారి ఆజ్ఞతో అక్కడ విడిదిచేసిన సిపాయి లను కొందరిని అర్చకస్వామి కోసం నలువైపులా పంపించాడు రాజప్రతినిధి కొత్వాల్ హసన్ హష్మి.

జరుగుతున్న పరిణామాలన్నీ గమనించిన ఊరి జనం ''బడుగు బాపనికి కన్న కూతురు కారణంగా పాపం! ఎంత ఆపద ముంచుకొచ్చిందే'' అంటూ సానుభూతిని వర్షించసాగారు.

❖ ❖ ❖

జరుగుతున్న సంఘటనలకు తల్లడిల్లిన ఆ యువ ప్రేమికుల మనస్సులలో ఎన్ని ఆలోచనా సుడిగుండాలు చెలరేగాయోగాని, ఆ ధాటికి తట్టుకోలేనివారు, తానీషా వారి సంరక్షణలో నుండి సిపాయిల కళ్ళు గప్పి ఆ అర్ధ రాత్రి మళ్ళీ ఎటో పారిపోయారు.

తన అభీష్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న సంఘ టనలతో రగిలిపోయిన తానీషా వారు అర్చక స్వామి దంపతులతోపాటు, ఆ యువప్రేమికులిద్దరిని కూడా ఎక్కడున్నా బంధించి, మరునాటి సూర్యోదయానికల్లా తన సమక్షంలో ఉంచవలసినదిగా ఫర్మానా జారీ చేశారు.

అయితే, సిపాయిలు ఎంత వెదికినా అర్చక స్వామి దంపతుల జాడకాని, యువప్రేమికుల జాడకానీ కని

పించకపోవడంతో తానీషావారి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందేమోనన్న భయంతో సిపాయిలందరూ కంపించి పోసాగారు.

అట్లా వెతుకులాటతో రెండు రోజులు గడిచిపోయాయి.

ఆరోజు పీర్లపండుగ ఆఖరి సరగత్తు.

పీరీలు గుండాన (నీళ్ళల్లో) పడేరోజు.

మతబేధం లేకుండా గ్రామప్రజలంతా జరుపుకునే పండుగరోజు.

వీరుల త్యాగాలను విషాద గీతాలతో మననం చేసుకుని దుఃఖించే రోజు.

ఊరేగింపుగా కదిలిన పీరీలు ఆరోజు సంధ్యా సమయానికి గోపాలపురం గ్రామానికి ఏనాడో ఈశాన్యమూలగా నిర్మించిన విశాలమైన మెట్ల బావి దగ్గరకు చేరుకున్నాయి.

**కర్షక నీరు**

కాదు రవిని, కవిని నేను కర్షక పక్షపాతిని
కలలుకన్న రైతు బ్రతుకును, కుదుటపరిచే ఖ్యాతిని!
ఛిద్రబ్రతుకు, చితిమంటలు, ఆకలి, కన్నీరు
గిట్టుబాటు ధరలు లేక నైరాశ్యపు నీడలు!
కృష్ణమ్మ కన్నెర్రతో, కదిలిన పునాదులు
సర్వస్వం కోల్పోయిన అభాగ్యపు జీవులు!
కర్నూలు, ఆలంపూర్‌ల ఆర్తనాదాల ఘోష
కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజ కన్నీటి శోష!
ఆకాశన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు
ఆశాసౌధాల్ని కూల్చిన, వైరాగ్యపు నిట్టూర్పులు!
కాలే కడుపుకు అందవు, కనీసం గంజి నీళ్ళు
మండే గుండెతో బ్రతుకులు, ఆత్మహత్యకు నకళ్ళు!
సర్కారు చూస్తుంది, సదా వింత చోద్యం
ఏదో చేస్తున్నాం అంటూ, హడావిడి మాధ్యమం!
ఎవరో ఏదో చేస్తారని, ఎదురు చూపుల వేట
ఎవరికి వారు మేల్కొంటే, అదే వెలుగు బాట!

టి.సాంబశివరావు

**సంకేతాలు**

నా నేత్రాలు
జల ఉత్పాదనా కేంద్రాలు
అవి రాల్చే
ఆనంద బాష్పాలైనా
అవి కార్చే
దుఃఖాశ్రువులైనా
నా మనో నైర్మల్యాన్ని
వెలుగులోకి తెచ్చి వెల్లడించే
స్వచ్ఛమైన సంకేతాలు!

తాజీ ప్రసాద్

పీర్ల బావి చుట్టూ గుమికూడిన ఊరి జనం బావిలో కనిపించిన దృశ్యాన్ని చూస్తూనే చేష్టలుడిగి నిల్చుండిపోయారు.

బావి నీళ్ళమీద పారిజాత, మహమూద్‌లు ఒకరి చేయి ఒకరు వడిసి పట్టుకుని ఆకడలు తెగిన తామర పువ్వుల్లా తేలియాడుతూ కనిపిస్తున్నారు.

ఊరు శోకసంద్రమైపోయింది.

ఆ వార్తను విన్న తానీషావారి కనుకొలుకుల నుండి రెండు కన్నీటి బిందువులు జారిపడ్డాయి.

❖ ❖ ❖

ఆనాటి గోపాలపురమే ఈనాటి మా ఊరు షేర్‌మహమ్మద్ పేట.

ఇప్పటికీ మా ఊర్లో పీర్లపండుగ అన్ని మతాలవారు, అన్ని కులాలవారూ సామూహికంగా జరుపుకునే అతిపెద్ద పండుగ.

ఎక్కడెక్కడో ఉన్న మా గ్రామస్తులంతా తప్పకుండా పీర్ల పండుగ ఆఖరి సరగత్తు నాటికి ఊరికి చేరుకుని పండుగలో పాలు పంచుకుంటారు.

ఇప్పటికీ మా ఊర్లో ప్రతి పీర్ల పండుగ ఆఖరి రోజు, పీర్లు బావిలో పడే సమయానికి పారిజాత, మహమూద్‌ల ఆత్మలు ఏదో రూపంలో వచ్చిపోతుంటాయని మా గ్రామస్తులు నమ్ముతుంటారు.

నేను కథ చెప్పడం ముగించేసరికి, నా చుట్టూ కూర్చుని కథ వింటున్న నా స్నేహితుల వదనాల్లో విషాదం గూడుకట్టుకోవడం స్పష్టంగా కనిపించసాగింది.

అంతకు ముందు దాకా 'పీర్ల పండుగకు సెలవుపెట్టి నువ్వు వెళ్ళడమేమిటి?' అంటూ గేలి చేసిన నా మిత్రులంతా కథ విన్న తరువాత మనసులు మార్చుకుని తమ తరపున పారిజాత, మహమూద్‌ల జ్ఞాపకార్థం పీర్ల బావిలో విడిచిపెట్టవలసినదిగా బొకేలు తెప్పించి ఇచ్చారు. ■